



# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం, 12 డిసెంబర్ 2023 8 పేజీలు


## ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం

● జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



### కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. అధికారులు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుదారుల నుండి కలెక్టర్ నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ధరణి, ఆసరా, రెండు పడక గదుల ఇండ్లు, రెవెన్యూ శాఖలకు సంబందించిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్,ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. అధికారులు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుదారుల నుండి కలెక్టర్ నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ధరణి, ఆసరా, రెండు పడక గదుల ఇండ్లు, రెవెన్యూ శాఖలకు సంబందించిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



## ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగంలో సోమవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ఆదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ప్రతి మండలంలో ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆన్నారు. ఈ రోజు 12 దరఖాస్తులు వచ్చాయని ,భూసమస్యలు, డబుల్ బెడ్ రూమ్ , పెన్షన్ ల పై దరఖాస్తులు వచ్చాయని ఆన్నారు.ఈ ప్రజావాణి లో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



సూర్య

మంగళవారం,12 డిసెంబర్ 2023

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనసమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మొహమ్మద్ రాజ్ మహమ్మద్ తనకు జైపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో భూమి ఉందని, ఇట్టి భూమి ఆన్లైన్లో లాక్ చేసి ఉందని, ఈ విషయమై విచారించి భూమికి సంబంధించి అడ్డంకులు తొలగించి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. బెల్లంపల్లి పట్టణం సుభాష్నగర్కు చెందిన సొత్కు లావణ్య తనకు సుభాష్నగర్లో 160 చ.గ స్థలంలో ఇల్లు ఉందని, సింగరేణి స్థలాల క్రమబద్ధీకరణలో భాగంగా డిమాండ్ నోటీసు జారీ చేయగా రిజిస్ట్రేషన్ నిమిత్తం రుసుము చెల్లించేందుకు కార్యాలయానికి వెళ్ళగా 'రిజిస్ట్రేషన్లు నిలిపివేశామని, జిల్లా కలెక్టర్ ఉత్తర్వు వచ్చిన తరువాత వచ్చాక చేస్తాము' అని చెబుతున్నారని, ఈ విషయమై పరిశీలించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన కున్సోత్ తిరుపతి తనకు తిమ్మాపూర్ శివారులో పట్టా భూమి ఉందని, కాని పట్టా పాస్ పుస్తకంలో సీలింగ్ పట్టాగా నమోదు చేశారని, ఇట్టి భూమిని పట్టా భూమిగా మార్చి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ప్రతినిధి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో లక్షెట్టిపేట మండలం ఉత్కూర్-గంపలపల్లి చెరువు నుండి మనుకుంట ద్వారా సర్వే నం.274 వద్ద ఉన్న ప్రభుత్వ కాలువ, సర్వే సం. వద్ద నుండి బొట్లకుంట వరకు ఉన్న కడెం ఆయకట్టు కాలువ, పోతపల్లి గ్రామ శివారులోని సర్వే నం.18 వద్ద ఉన్న వాగును కొంత మంది అక్రమంగా ఆక్రమణలకు పాల్పడుతున్నారని, ఈ అంశంపై దృష్టి సారించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. తాండూర్ మండలం అచ్చలాపూర్ గ్రామానికి చెందిన గోలివాడ మల్లయ్య



తనకు గ్రామ శివారులో భూమి ఉందని, రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారుల సమక్షంలో కొలతలు జరిపి ఇట్టి భూమిపై ఉన్న సమస్యను పరిష్కరించి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. బెల్లంపల్లి పట్టణం టేకులబస్తీకి చెందిన కుశ్నపల్లి రావణ్ స్వచ్ఛభారత్ పథకం క్రింద తనకు మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్డికి సంబంధించి సెప్టిక్ రింగులను తన భూమిలో నిర్మించుకున్నానని, కొందరు ఇట్టి రింగులపై అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని,ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామస్తులు తమ గ్రామంలో చెరువు కట్ట రోడ్డు ఆనుకొని ఉన్న భూమితో పాటు రోడ్డును కొందరు అక్రమంగా చదును చేస్తున్నారని, నిత్యం ఇట్టి రోడ్డు ద్వారా సుమారు 200 పైచిలుకు కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులు రాకపోకలు సాగిస్తుంటారని, ఈ విషయమై విచారించి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర విచారణ జరిపి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి,కంది శ్రీనివాసరెడ్డి ప్లెక్సీకి పాలాభిషేకం

**ఆదిలాబాద్,11నవంబర్** సూర్య మేజర్ న్యూస్,

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో ఆదిలాబాద్‌లో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.పట్టణంలోని 16వ వార్డు ఖర్షిద్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఖుర్షిద్, ఫయాజ్ అహ్మద్ నేతృత్వంలో సోమవారం నాయకులు,కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.ప్రజా ప్రభుత్వం కొలువు దీరడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. జై కంది శ్రీనన్న జై రేవంత్‌రెడ్డి జై కాంగ్రెస్..జై జై కాంగ్రెస్ నినాదాలతో హెూరెత్తించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరేసిందని వారు అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రెండు రోజుల్లోనే ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండింటినీ అమలు చేసిందన్నారు.ఇది మార్పుకు పెద్ద సంకేతమని కితాబిచ్చారు. వంద రోజుల్లోనే మిగిలిన నాలుగు హామీలను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, ఆ నమ్మకం తమకుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కంది శ్రీనివాసరెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలు అయినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం ఆయన ప్రజల్లోనే ఉన్నారని, ప్రజా సేవకే అంకితమై పనిచేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఆయన వెన్నంటే ఉంటామని, ఆయన నేతృత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. మైనార్టీ, ముస్లిములు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే దిశగా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



**ఆసిఫాబాద్ ప్రతినిధి ,10నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జిదారులను నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామానికి చెందిన వడాయ సంతోష్ తమ గ్రామంలోని ఒక వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేకపోయినా ఆసరా పెన్షన్, ఆహార భద్రత కార్డుతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అక్రమంగా పొందుతున్నాడని, ఈ విషయమై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసిఫాబాద్ పట్టణంలోని సందీప్ నగర్ కు చెందిన బల్ బహదూర్ కడర శంకర్ దివ్యాంగుడిని అయిన తనకు ఆసరా పెన్షన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ టి మండలంలోని తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ తన దరఖాస్తులో పాఠశాలకు 15 గ్యాస్ బండిల్స్ ను మంజూరు చేయాలని కోరారు. కెరమెరి మండలం అనార్ పల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ శ్రీకాంత్ దివ్యాంగుడు అయిన తనకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కె.సంధ్య తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, కంప్యూటర్ వర్క్ పై అవగాహన ఉందని, నిరుపేద, నిరుద్యోగిని ఆయన తనకు నూతనంగా ప్రారంభించబడిన వైద్య కళాశాల నందు ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణం ద్వారకా నగర్ కు చెందిన అబ్దుల్ కలీం తాను ఇంటర్మీడియట్, ఐటిఐ లో ఎలక్ట్రీషియన్ పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు ఘన సన్మానం

**నేరడిగొండ,11నవంబర్ , సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను సోమవారం తన నివాసంలో,సింగిల్ విండో చైర్మన్లు ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుమారి పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్ బజార్హత్నూర్ చైర్మన్ మేకల వెంకన్న ఇచ్చోడ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి గుడి యత్నూర్ చైర్మన్ సంజీవ్ ముండే అందరూ కలిసి కాలువతో సన్మానించారు.



సూర్య

మంగళవారం,12 డిసెంబర్ 2023

# డిసెంబర్ 10 మానవ హక్కుల, యూనిసెఫ్ ఆర్గనైజేషన్ దినోత్సవం





**ఆసిఫాబాద్ ప్రతినిధి, 11 నవంబర్ ,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో కాగజనగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవాన్ని మరియు యూనిసేఫ్ ఆర్గనైజేషన్ చేసే కార్యక్రమాలను గురించి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సమన్వయ కర్త శారద మాట్లాడుతూ భారత రాజ్యాంగం గుర్తుంచిన హక్కుల పైన ప్రతీ ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని , ప్రతీ ఒక్కరు స్వేచ్ఛగా, గౌరవ ప్రదంగా, ఆర్థికంగా, సామజికంగా మరియు సమాజానికి హానికలిగించకుండా మన హక్కులను వినియోగించుకోవాలని, హక్కులకు భంగం వాటిల్లితే మానవ హక్కుల కమిషన్ కి ఫిర్యాదు చేయాలని వివరించారు. జెండర్ స్పెషలిస్ట్ రాణి మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే మహిళలు మానసికంగా, శారీరకంగా దృడంగా ఉండాలని వాళ్ళు స్వాతహాగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగడమే మహిళా సాధికారత అని మరియు మహిళలపై జరిగే హింసలను , అత్యాచారాలను మరియు పని ప్రదేశాలలో ఎవరైనా ఇబ్బందులకి గురిచేస్తే వారి సమస్య చెప్పుకోడానికి హెల్ప్ లైన్ నం. 181 ఉందని చెప్పడం జరిగింది చైల్డ్ మ్యారేజ్ చట్టం 2006 గురించి చెప్పారు. బేటీ బచావో బేటీ పడావో, బైస్టాండర్ ఇంటర్వెన్షన్ ఆరోగ్యం , న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని లేదంటే రక్త హీనతకు గురవుతారని చెప్పడం జరిగింది. ఫైనాన్స్ లీటరసీ సాగర్ మాట్లాడుతూ యూనిసెఫ్ డే సందర్భంగా యూనిసెఫ్ ఆర్గనైజేషన్ చేసే కార్యక్రమాలను గురించి వివరించారు మరియు ఆన్లైన్ బ్యాంకింగ్ మోసలా గురించి, ఆర్థిక అక్షరాస్యత గురించి చెప్పారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి నరసింహ సార్ మాట్లాడుతూ హక్కులని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని ,మహిళా సాధికారత కేంద్రం వారు చెప్పిన అంశాలు విద్యార్థుల జీవితాల్లో వారికి అవసరమైన సమయంలో చాలా ఉపయోగపడుతాయని , ఇలాంటి అవగానా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అందరికి అవగానా వస్తుందని చెప్పడం జరిగిందిఈ కార్యక్రమం లో డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

**అదిలాబాద్, 11 నవంబర్ సూర్య మేజర్ న్యూస్.**

బోథ్ నియోజకవర్గం లోని పట్నాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ. గ్రామ సర్పంచ్ పంద్రం సుగుణ,ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం ఆదిలాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవికి జిల్లా కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్దాపూర్ గ్రామానికి గ్రామం ఏర్పాటు చేసి సంవత్సరలు గడుస్తున్న ఇప్పటి వరకు నడవడానికి రోడ్డు లేక గ్రామస్తులు చాలా ఇబ్బది పడుతున్నారని సూచించారు. అదేవిధంగా పట్నాపూర్ గ్రామపంచాయతీలో ఉన్న బీడీ కార్మిక మహిళలకు నూతన పెన్షన్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. అందుకు ఆడిషల్ కలెక్టర్, సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారనికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు



## శునకాలకు అంటి ర్యాబిస్ నిరోధక టీకాలు



**ఆదిలాబాద్, 11 నవంబర్ , సూర్య మేజర్ న్యూస్:**

అంకోలి గ్రామంలో సోమవారం జిల్లా పశు వైద్యశాల ఆధ్వర్యంలో శునకాలకు, ఉచిత ర్యాబిస్ నిరోధక టీకాల శిబిరాన్ని ఏర్పాటు చేసి. పెంపుడు శునకాలకు ఏంటి ర్యాబిస్ నిరోధక టీకాలు వేశారు. అదేవిధంగా గ్రామస్థాయి కుక్కల పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేసి, కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేయుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యుడు,గ్రామ సర్పంచ్ భూమన్న, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## విద్యార్థులు పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి..జిసిడిఓ మెస్రం ఛాయా



**నేరడిగొండ, 11 నవంబర్ , సూర్య మేజర్ న్యూస్,**

గిరిజన ఆశ్రమం ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులు, పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జీసీడీఓ మెస్రం ఛాయా అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా మిషన్ లక్ష్యం అనే వంద రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కుంటాల, లఖంపూర్, కొరటికల్,గ్రామాల ఆశ్రమ ఉన్నత పాటశాలలను సందర్శించి అక్కడ విద్యార్థులకు నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ మాదిరి పరీక్షలు విద్యార్థులకు రోజుకు రెండు పరీక్షలు మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ జిల్లా వ్యాప్తంగా అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరుగుతునట్లు తెలిపారు. అమే వెంట ఆయా పాఠశాలల ప్రాధానోపాధ్యాయులు ఉన్నారు.


# ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

-కంచి కామకోటి పీఠాధిపతిశ్రీ విజయేంద్ర సరస్వతి

-ప్రజల విశ్వాసాన్ని చూరగొనండి ు శ్రీ కమలానంద భారతి.

-ఇద్దరు స్వామీజీల ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్,11 నవంబర్ , సూర్య మేజర్ న్యూస్.**



ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ ధర్మస్థాపన, జాతి పరిరక్షణ కోసం పాటుపడాలని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి, హిందూ దేవాలయాల జీర్ణోద్ధరణ సమితి వ్యవస్థాపకులు శ్రీ కమలానంద భారతి ఉద్భోదించారు. చతుర్మాస దీక్ష పురస్కరించుకొని కాశీలో జరిగిన రుద్ర యాగం, చండీ హెూమం కార్యక్రమం అనంతరం తిరుగు ప్రయాణంలో కంచి కామ కోటి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి అదిలాబాదులోని శ్రీ రామాలయంలో బస చేశారు. సోమవారం ఉదయం నూతనంగా గెలిచిన ఎమ్మెల్యే పాయల్ శంకర్ విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని హిత బోధ చేశారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేకు ఆశీస్సులు అందించారు. హిందూ దేవాలయాల జీర్ణోద్ధరణ సమితి అధ్యక్షులు శ్రీ కమలానంద భారతి స్వామీజీని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలుసుకొని ఆశీస్సులు పొందగా,ధర్మం కోసం,న్యాయం కోసం జాతి పరిరక్షణ కోసం, పాటుపడాలని ప్రజల సంక్షేమం కోసం సేవలందించాలని సూచించారు. కమలానంద భారతి 20 ఏళ్ల కిందట అదిలాబాద్ పూర్వ జిల్లాలో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా పనిచేశారు. ఈ ప్రాంతం సంఘపరివార్,బిజెపి నాయకులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

**జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు.**

కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే పాయల్ శంకర్, బిజెపి నేతలతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ తరఫున అర్చకులు పాయల శంకర్ ను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆదినాథ్, కౌన్సిలర్లు ఆకుల ప్రవీణ్, జోగు రవి,లోక ప్రవీణ్ రెడ్డి,జైనథ్ మండల అధ్యక్షుడు కటకం రాందాస్, బోయర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్దేశ్వరాలయంను దర్శించుకున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా సొన్ మండలం సిద్దులకుంట గ్రామంలో సిద్దేశ్వర ఆలయంలో దర్శించుకొని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ కమిటీ



సభ్యులు మహేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లా ఇంద్రకరణ్ రెడ్డి, హరీష్ రెడ్డి , మహిపాల్ రెడ్డి, నర్సారెడ్డి, మార గంగారెడ్డి, గంగారెడ్డి, చందర్ రెడ్డి,ఫనింధర్ రావ్, భూమేష్, మధుసూధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్వర్, ముత్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ఎన్నికలలో టిఎన్టియుసి పోటీలో ఉంటుంది



**బెల్లంపల్లి,డిసెంబర్11, సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో టిఎన్టియుసి పోటీలో ఉంటుందని వారు మాట్లాడుతూ కార్మికులు టిఎన్టియుసి ఆధ్వర్యంలో 35 వేల మంది కార్మికులను పరుగు పంద్యాల ద్వారా ఉద్యోగాలకు భర్తీ చేయడం జరిగిందని, లాభాల వాటా పది శాతంను కూడా మొదలు పెట్టారని, గతంలో ఉన్న నాయకులు ఇచ్చిన హామీలు ఇంటికో ఉద్యోగం, కొత్త బొగ్గు బావులు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లాంటి హామీలు నెరవేర్చలేదని మరి ఇవన్నీ నెరవేరాలంటే 27 న జరగబోయే సింగరేణి గుర్తింపు సంఘం మోటార్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సింగరేణి కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి జనరల్ సెక్రటరీ మణి రాంసింగ్, ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, పట్టణ అధ్యక్షుడు గజ్జెల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్‌ను కలిసిన కమిషనర్

**బెల్లంపల్లి,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్**

భెల్లంపల్లి మున్సిపల్ ఛైర్పర్సన్ జక్కుల శ్వేతను ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ భుజంగరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పట్టణాభివృద్ధికి తీసుకోవాల్సిన కార్యక్రమాల గురించి చర్చించుకున్నారు. బెల్లంపల్లిలో అభివృద్ధి పనులను అధికారులు కార్యకర్తలు అందరం కలిసి బెల్లంపల్లి అభివృద్ధి పదంలో నడిచేలా ప్రతి వార్డులో ఉన్న సమస్యలన్నీ తెలుసుకొని ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో ఈ మేనేజర్ శ్రీనివాస్ ఎం ఏ ఈ సందీప్ సీనియర్ అసిస్టెంట్ సర్వర్ మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి



**లోకేశ్వరం,డిసెంబర్11 ,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంలో సోమవారం రోజున మహిళ సమైక్య సంఘాలతో సిసి రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బ్యాంకు నుండి పొందిన రుణాలను సకాలంలో చెల్లించాలని అన్నారు. అంతేకాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల స్వయం ఉపాధి కొరకు కిరాణా,జనరల్ స్టోర్,పాడి పరిశ్రమలకు రుణాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళ సమైక్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి ప్రారంభం

**బెల్లంపల్లి,డిసెంబర్11 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం సోమవారం పున: ప్రారంభమైంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గత 2 నెలల క్రితం ప్రజావాణిని తాత్కాలికంగా నిలిపివేయగా ఎన్నికలు ముగియడంతో నేటి నుంచి మళ్లీ ప్రారంభించారు. చాలామందికి ప్రజావాణి పున: ప్రారంభంపై అవగాహన లేకపోవడంతో ఆర్జీలు సమర్పించడానికి చాలామంది ముందుకు రాలేదు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందజేసి వారి సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రతి సోమవారం యధావిధిగా నడిపిస్తామని వారు అన్నారు.



## జిల్లా స్థాయి వికలాంగుల క్రీడోత్సవాలు

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్,**

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 13 న జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా స్థాయి వికలాంగుల క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆదిలాబాద్ జిల్లా మహిళా,శిశు,వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,అధికారి మలిక, సోమవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.10 సం. నుండి 16 సం. (జూనియర్స్) 17సం. నుండి 35 సం. (సీనియర్స్) వికలాంగులకు ఉదయం 10.00 గం.ల నుండి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడోత్సవాలలో పరుగుపందెం, షాట్పుట్, చెస్ అంధులకు, ట్రై సైకిల్/ వీల్చైర్ రేస్, షాట్పుట్, జావెలిన్త్రో, క్యారమ్స్, పరుగుపందెం, చెస్, శారీరక వికలాంగులు,పరుగుపందెం, షాట్పుట్, క్యారమ్స్,చెస్,బధిర వికలాంగులకు షాట్పుట్, క్యారమ్స్,పరుగుపందెం,చెస్ మానసిక వికలాంగులకు పోటీలు నిర్వహించబడుతాయన్నారు. ఆసక్తి గల వికలాంగులందరు పాల్గొనవల్సిందిగ కోరారు.

### అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవము వేడుకలు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 14 న ఉదయం. 11.00 గం.ల నుండి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవము వేడుకలు జరపబడునని కూడా తెలిపారు.ఇట్టి వేడుకలకు జిల్లాలోని అన్ని కేటగిరీల వికలాంగ అసోసియేషన్ సభ్యులు నాయకులు.వికలాంగ స్వయం సహాయక గ్రూపు సభ్యులు, వికలాంగ గ్రూపు సభ్యులు స్వచ్ఛంధ సంస్థలు పాల్గొనవల్సిందిగా కోరారు. ఇట్టి వేడుకలకు ప్రజా పత్రినిధులు, వికలాంగుల సంఘాలు, ఇతర జిల్లా ఉన్నత అధికారులు విచ్చేయుచున్నారని తెలిపారు.ఈ వేడుకలను మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తారని తెలిపారు.

## చెన్నూర్ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చెన్నూరు రూరల్,డిసెంబర్11 ,సూర్య మేజర్ న్యూస్**

చెన్నూరు మండలంలోని రాయపేట నారాయణపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నూతన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలలో అమ్మి నాణ్యమైన మద్దతు ధరను పొందాలన్నారు ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల నాయకులు సల్ల రాంరెడ్డి చేతెల్లి మోహన్ రెడ్డి పిఏసిఎస్ సీఈవో అర్ లక్ష్మన్ రెడ్డి నారాయణపురు గ్రామ పంచాయితీ యువ నాయకులు అత్రం చందు నిట్టూరి మధు గోగు రామయ్య ధాగం శ్రీకాంత్ గోగు మహేష్ దగం రవి నిట్టురి శేఖర్ సెంటర్ ఇన్చార్జి గండు జగదీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోకేశ్వరంలో జీవన్ రావు జయంతి

**లోకేశ్వరం,డిసెంబర్11 సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంలో ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్



జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లక్కంపల్లి జీవన్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన అభిమానులు మాట్లాడుతూ లోకేశ్వరం మండల అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటుపడిన మహొన్నత వ్యక్తి జీవన్ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగారావు, తిరుమలరావు ,తదితరులు పాల్గొన్నారు.

# నీతిగా న్యాయంగా పనులు చేయాలనే ఆశయం మాది

## -సిఐటియు నాయకులు



**మందమర్రి టౌన్, డిసెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో పైరవీలకు తావు లేకుండా, అవినీతికి స్థానం లేకుండా, నీతిగా న్యాయంగా కార్మికులకు పనులు చేయించాలనే ఆశయంతో పని చేస్తున్న సిఐటియు ఉదయించే సూర్యునికి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను సిఐటియు నాయకులు కోరారు. సోమవారం కేకే 5 గని పై పిట్ సెక్రటరీ సంకె. వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుకూల సంఘాలను గెలిపించుకోవడం వల్ల ప్రభుత్వానికి అనుకూలంగా పోరాడలేరని, గతంలో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి ఇద్దరూ కలిసే పోటీ చేశారని, గెలిచిన అనంతరం కార్మికుల సమస్యలు పట్టించుకోని సంగతి గుర్తుంచుకోవాలన్నారు. సొంత ఇంటి కలపై ఏనాడు అసెంబ్లీలో స్పందించిన వారు కార్మిక క్షేత్రంలో పట్టించుకోని నాయకులు నేడు మాట్లాడుతున్నారంటే అది కేవలం సిఐటియు గత కొన్ని సంవత్సరాలుగా సొంతింటి పథకం, అలవెన్సులపై ఐటి మాఫీ గురించి కార్మిక క్షేత్రంలో పోరాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇస్తున్న వినతి పత్రాలు, కార్మికులకు కలిగిస్తున్న అవగాహన, చైతన్యం వల్లనే నని కార్మికులు తెలుసుకోవాలన్నారు. కార్మికుల ఓట్లతో యాజమాన్యంతో కొట్లాడుతామని ఏరియాలలో గెలిచిన ప్రాతినిధ్య సంఘాలు సైతం యాజమాన్యానికి అనుకూలంగా మారి తమ పైరవీలతో పబ్బం గడుపుకుంటూ వారి పనులు వారు చేయకుండా పైపైనే గాలికి తిరుగుతూ మస్టర్లు దొబ్బే సాంస్కృతి పోవాలని, పైరవీలు లేకుండా న్యాయంగా కార్మికులకు క్వార్టర్ల కేటాయింపులు జరగడం లేదని, చివరికి ప్రమోషన్లలో అవకతవకలు జరుగుతున్నా గెలిచిన సంఘాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. నాయకులుగా గెలిచిన అనంతరం కార్మికుల పనులు చేయకుండా పైరవీలతో తమ పనులు చేసుకునే వారిని తమ ఓటుతో ఓడించాలని అన్నారు. 27న సింగరేణిలో ఎన్నికలు జరిగే రోజు ఓటు వేసే ముందు కొత్తగా ఉద్యోగంలో చేరిన వారు తమ తండ్రి పైరవీ కారులతో ఎంత ఇబ్బంది పడ్డారో, ఒక క్వార్టర్ కావాలంటే నాయకుల చుట్టూ తిరిగి ఎంతలా విసిగిపోయారో వర్షాకాలంలో క్వార్టర్ మరమ్మతులు కాక ఎంత ఇబ్బంది పడ్డారో ఆలోచించుకొని ఓటు వేయాలని ఇలాంటి సమస్యల మీద నిజాయితీగా యాజమాన్యంతో పోరాడుతున్న సిఐటియు సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి.రాజేందర్, అలవాల సంజీవ్, చైతన్య రెడ్డి, కలువల శ్రీనివాస్, కోడిమల్ల శ్రీనివాస్, బంగారు శ్రీనివాస్, వడ్లకొండ శివ, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# కార్మిక హక్కులు సాధించింది ఏఐటియుసి యూనియన్ మాత్రమే

### -ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ వీరభద్రయ్య, -ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్ అలి



**రామకృష్ణాపూర్, డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్‌లో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఆంజనేయులు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. టిబిజికేఎస్ కార్మికులు సోమవారం ఏఐటీయూసీలో సుమారు 100 మంది చేరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ వీరభద్రయ్య, సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ అలి,హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలో కార్మిక హక్కులు సాధించి పెట్టింది ఏఐటీయూసీ మాత్రమే అని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న లాభాల వాటా, లాభాల బోనస్, పెన్షన్, 190 మాస్టర్లు నిండకుండా కార్మికుడు మరణిస్తే సింగరేణిలో ఉద్యోగం ఇచ్చే వారు కాదన్నారు. ఏఐటీయూసీ ఎన్నో పోరాటాలు చేసి 190 మాస్టర్లు నిండకపోయినా కార్మికుడు మరణిస్తే సింగరేణిలో ఉద్యోగం ఇచ్చేలా అగ్రిమెంట్ సాధించింది అన్నారు. కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత ఎఐటియుసికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, అసిస్టెంట్ సెక్రటరీ వినయ్ కుమార్, ఫిట్ సెక్రటరీలు సంపత్,హరి రామకృష్ణ, ముకుంద రెడ్డి,పిట్ కమిటీ మైన్ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వి "దా వాయిస్ ఆఫ్ పీపుల్ సొసైటీ

## -ప్రజల సమస్యలపై సమరంభం



**మందమర్రి టౌన్, డిసెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**

నేటి సమాజంలో డబ్బు సంపాదించాలనే ఒకే ఒక్క యావతో వ్యవస్థ భ్రష్టు పడుతున్న ప్రస్తుత కాలంలో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై సరిచూపే మార్గాలని అన్వేషిస్తూ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఏర్పడ్డ వేదిక వి "దా వాయిస్ ఆఫ్ పీపుల్ సొసైటీ. ప్రజలకు వచ్చిన ఆపద నుండి విముక్తి కలిగించి వారి తరఫున గొంతుకై, వారికి వచ్చిన సమస్య నుండి బయటపడేయడమే ముఖ్య ఉద్దేశంగా ఏర్పడిందే వీ దా వాయిస్ ఆఫ్ పీపుల్ సొసైటీ ఉద్భవించిందనీ సొసైటీ అధ్యక్షులు దుర్గం క్రాంతి, గౌరవ అధ్యక్షుడు మోకనపల్లి బద్రి తెలిపారు. ఆదివారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా మందమర్రి పట్టణంలో సొసైటీ కి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలను, వ్యక్తుల హక్కులు, బాధ్యతలు తెలియజేసే ముఖ్య ఉద్దేశంతో పాటు వివిధ సమస్యలతో సతమతమవుతున్న ప్రజలను చైతన్య పరుస్తూ, ప్రజలకు వచ్చిన ఆపద నుండి విముక్తి కలిగించి వారి తరఫున గొంతుకై, వారికి వచ్చిన సమస్యపై పోరాడి వారిని బయటపడేయడమే ముఖ్య ఉద్దేశంగా ఏర్పడిన వేదిక వీ దా వాయిస్ ఆఫ్ పీపుల్ సొసైటీ అని అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటిగా ఏర్పడ్డ సొసైటీలో సొసైటీ గౌరవ అధ్యక్షుడిగా మోకనపల్లి బద్రి, అధ్యక్షులుగా దుర్గం క్రాంతి, ఉపాధ్యక్షులుగా కూనమల్ల సాయి శ్రీ, సాయికృష్ణ కౌండిన్య, జనరల్ సెక్రెటరీగా రఘుపతి రామగిరి, ఉమెన్ సెక్రటరీగా దాసరి భాగ్యశ్రీ, జాయింట్ సెక్రెటరీగా కత్తెర్ల సంజీవ్ & కళ్యాణ్ కృష్ణ గోలేటి, ట్రెజరీగా కార్తీక్ నాగుల, సోషల్ మీడియా ఆర్గనైజర్ గా బిజ్జురి తరుణ్, లీగల్ అడ్వైజర్ గా అడ్వకేట్ ప్రశాంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా దుర్గం కిషన్ ఎన్నికయ్యారు.



# టిబిజికెఎస్ యూనియన్ నుండి ఐఎన్టియుసిలోకి భారీగా చేరికలు

### -ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ బి.జనక్ ప్రసాద్

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ తేజావత్ రాంబాబు, సీఎస్పీ పిట్ సెక్రెటరీ సెనిగారపు రాములు ఆధ్వర్యములో మందమరి ఏరియా రామకృష్ణాపూర్ సిఎస్పిలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులు టిబిజికెఎస్ యూనియన్ నుండి 15 మంది సింగరేణి కార్మికులు, 20 మంది కాంట్రాక్టు కార్మికులు ఐఎన్టియుసి యూనియన్‌లో సోమవారం చేరారు. వారందరికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్, రాజమొగిలి, వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లిసమ్మయ్య , మందమర్రి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ రెడ్డి, పుల్లూరి లక్ష్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెరాజు, మహంకాళిశ్రీనివాస్,పార్టీలోకి ఆహ్వానించారు,ఈ కార్యక్రమములో సీఎస్పీ కార్మికులు,ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రిని కలిసిన బాసర ఆలయ ఈవో విజయరామరావు

**బాసర,డిసెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం ఆలయ ఈవో విజయరామరావు సోమవారం మంత్రి కొండ సురేఖను మినిస్టర్స్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాసర దేవస్థానానికి వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని మంత్రికి ఆహ్వానం పలికారు.



# ఓటరు జాబితా సవరణ- 2024 పకడ్బంధీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్:**






ఓటరు జాబితా సవరణ- 2024 పకడ్బంధీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, తహసిల్దార్లతో ఎస్.ఎస్.ఆర్.-2024 నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ2024 రూపకల్పన ప్రక్రియను పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకు గాను ఫారం 6 ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. జాబితాలో పేరు, చిరునామా సవరణలు, మార్పుల కొరకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, మరణించిన వారి వివరాలు తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీచేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలోని పోలింగ్ కేంద్రాల పరిధిలో సంబంధిత బూత్ స్థాయి అధికారులతో ప్రతి ఇంటికి వెళ్లి దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాల ప్రదేశాల మార్పులు,వివాదాలతో కూడిన సమస్యాత్మక కేంద్రాల వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. ఓటరు జాబితా రూపొందించడంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు తీసుకోవాలని,1వేయి 500 మంది ఓటర్ల సంఖ్య మించిన ప్రాంతాలలో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, చెన్నూర్ ఆర్.డి.ఓ. సిడాం దత్తు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు , ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిన పిఎస్ఆర్

**మంచిర్యాల రూరల్ , డిసెంబర్ 11 , సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర హైస్కూల్ మైదానంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మరియు తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్య సదుపాయం పథకాలను నూతనంగా ఎన్నికైన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల ఆదరాభిమానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని మొదటి సంతకం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆరు గ్యారంటీ లపై ముఖ్యమంత్రి సంతకం చేసి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని మహిళలందరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం పొందవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ప్రభుత్వ ఉన్నతాధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కులపై అవగాహన



**కాగజ్‌నగర్,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా సమన్వయ కర్త బి.శారద మాట్లాడుతూ పుట్టిన ప్రతీ వ్యక్తి కొన్ని హక్కులను కలిగి ఉంటారని వాటిని తెలుసుకొని వాటిపట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.అదే విధంగా జెండర్ స్పెషలిస్ట్ బి.రాణి మాట్లాడుతూ మహిళలు విద్య ద్వారానే తమ హక్కుల గురించి తెలుసుకుంటారని కాబట్టి విద్యార్థినులు తమకున్న హక్కుల గురించి వాటి తెలుసుకోవాలని సూచించారు.అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.లక్ష్మినరసింహం మాట్లాడుతూ 1948 డిశంబరు 10 న ఐక్యరాజ్యసమితి విశ్వమానవ హక్కుల ప్రకటన జారి చేయడం ద్వారా మానవ హక్కులకు విశేష ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల మహిళా సాధికారత విభాగం ఇంచార్జ్ ఆర్.కృష్ణవేణి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా.టేమాజి,ఆర్థిక,అక్షరాస్యత సలహాదారు జె.సాగర్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## కుబీర్ లో ముగిసిన సప్తహ వేడుకలు

**కుబీర్ ,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్:**

కుబీర్ మండల కేంద్రంలోని ప్రముఖ విఠలేశ్వరుని ఆలయంలో గత వారం రోజులుగా కొనసాగుతున్న తాళ సప్తమి వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా ముగిసాయి.కార్యక్రమంలో చివరి రోజున ప్రత్యేక రథంలో విఠలేశ్వరుని ,రుక్మిణి మాతాలను గ్రామ పురవీధులగుండా ఘనంగా ఊరేగించారు.అంతేకాకుండా స్వామివారిని దర్శించుకోవడానికి మహారాష్ట్ర నుండి సైతం ప్రజలు భారీ సంఖ్యలో వచ్చారు.అనంతరం ఆలయంలో భక్తుల కొరకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.



## క్యాన్సర్ తో వీధినబడ్డ

# కుటుంబాన్ని ఆదుకోండి

**మందమర్రి టౌన్, డిసెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్.**

క్యాన్సర్ మహమ్మారితో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబానికి దయార్ద్రా మారాజుల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం మేడారం గ్రామానికి చెందిన డ్రైవర్ వృత్తిలో అన్యోన్యంగా సాగుతున్న పచ్చని సామాన్య కుటుంబంలో క్యాన్సర్ అనే మహమ్మారి బారినబడి కుటుంబం పిల్లల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారింది. దీనికంతటికి కారణం కుటుంబాన్ని పోషించాల్సిన చిప్పకుర్తి రాజనర్సయ్య కిడ్నీకి క్యాన్సర్ సోకడంతో ఇటీవల హైదరాబాదులోని బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రిలో ఆపరేషన్ జరిగింది. ఇప్పటికే తనకు



ఉన్నదంతా ఖర్చు చేసుకున్న ఆ కుటుంబానికి మళ్లీ చికిత్స కోసం పది లక్షల వరకు ఖర్చవుతుందని ఆసుపత్రి వర్గాలు తెలపడంతో రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో సహాయం కోసం కనపడ్డ ప్రతి వారిని వేడుకుంటున్న తీరు కంటతడి పెట్టిస్తున్నది. అతనికి ముగ్గురు కూతుర్లు పెద్ద కూతురికి వివాహం కాగా, రెండవ కూతురు ఐదవ తరగతి, చిన్న కూతురు రెండవ తరగతి చదువుకుంటున్న పసికూనలు కావడంతో పిల్లల భవిష్యత్తును ఊహించుకుని ఆ కుటుంబం తల్లడిల్లుతున్నది. ఎవరైనా దయార్థ హృదయంతో వైద్య సహాయం కోసం తనకు సహకరిస్తే తప్ప తన కుటుంబ పరిస్థితి నిలదొక్కుకునే పరిస్థితి లేదని రాజనర్సయ్య కనపడ్డవారినల్లా వేడుకుంటున్నాడు. ఎవరైనా దాతలు ఈ కుటుంబానికి సహాయం చేయదలిస్తే 8688725757 నెంబర్ కు ఫోన్ చేసి సహాయం చేయగలరని పత్రిక ముఖంగా కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## కోటపల్లి పి .ఆర్. టి .యు టి. ఎస్. మండల శాఖ ఆధ్వర్యంలో గెజిటెడ్ హెచ్.ఎం.లకు ఘనంగా సన్మానం

**మంచిర్యాల,11 డిసెంబర్ ,సూర్య మేజర్ న్యూస్**

కోటపల్లి మండల పి.ఆర్. టి యూ.టి ఎస్ ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇటీవల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన కోటిపల్లి మండలంలోని ఉన్నత పాఠశాలల్లో గెజిటెడ్ హెడ్మాస్టర్ హోదాలో పనిచేస్తున్న గుండేటి యోగేశ్వర్, కె. కృష్ణమూర్తి, కంకణాల దామోదర్ రెడ్డి, చిందం మొగిలి, ఎంపటి మాధవి దేవి, కసోజ్జుల వెంకటేశ్వర్ల ను ఘనంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టే శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టే శంకర్ మాట్లాడుతూ మండలంలో పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులు ఆదర్శమైన సేవలు అందించి మండలానికి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల పలు పెండింగ్ సమస్యలను రాష్ట్ర శాఖ దృష్టికి తీసుకెళ్లి నూతన ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున ఎల్లవేళలాకృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. వరప్రసాద్, కోమట్ల బాబు, మండల బాధ్యులు వారణాసి నాగేందర్, నరహరి అంజన్ కుమార్, రవి రమాదేవి, స్వరూప, పర్వీన్ తదితరులు సంఘం ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.



# రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంతో 10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం





**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. జి.సి. సుబ్బారాయుడు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, ఆర్.టి.సి. మంచిర్యాల డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా లబ్ధిదారులకు పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించడం జరుగుతుందని, అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రులలో తక్షణమే అమలు చేయడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పథకం అమలు చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి.ఎస్.ఆర్.టి.సి.) బస్సులలో మహిళలందరికీ ఉచిత ప్రయాణం అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పల్లె వెలుగు,ఎక్స్‌ప్రెస్ బస్సులలో బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, కండక్టర్లు జీరో టిక్కెట్ జారీ చేస్తారని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే 6 పథకాలలో భాగంగా మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా బాలికలు, మహిళలు,ట్రాన్స్ జెండర్లకు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందని, బస్సులో మహిళలందరికీ కండక్టర్లు జీరో టిక్కెట్ జారీ చేస్తారని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలు పెంచడంతో పాటు 1 వేయి 647 వ్యాధులకు ఉచితంగా వైద్య సౌకర్యం అందించడం జరుగుతుందని, తెల్లరేషన్ కార్డు కలిగిన పేదలందరికీ ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జెండా ఊపి బస్సును ప్రారంభించి, ఆర్.టి.సి. బస్టాండ్ నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు బస్సులో ప్రయాణం చేశారు.జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో సాధారణ ఎన్నికలు విజయవంతం

## ...జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యా ప్రతినిధి,డిసెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాలకు జరిగిన శాసనసభ నియోజకవర్గ సాధారణ ఎన్నికలు-2023 లను అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేశారని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అభినందన -ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యు) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, చెన్నూరు ఆర్. డి. ఓ. లు రాములు, సిడాం దత్తుతో కలిసి హాజరయ్యారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా నోటిఫికేషన్ మొదలు కౌంటింగ్ కార్యక్రమం వరకు వివిధ విభాగాలలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశారని అభినందించారు. జిల్లాలోని 3 నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన 743 పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు, వివాదాలు లేకుండా, చెక్ పోస్ట్ ల వద్ద, ఆయా నియోజకవర్గాలలో ఎన్నికల కొరకు నియమించబడిన ప్రత్యేక బృందాలు, నామినేషన్లు, ఈ. వి. ఎం. రాండమైజేషన్ నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత భద్రపరిచే వరకు అన్ని దశలలో సమిష్టిగా కృషి చేశారని అన్నారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, రూట్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్, పోలీసు శాఖ, సూక్ష్మ పరిశీలకులు, వెబ్ కాస్టింగ్, స్టాటిక్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన, అకౌంటింగ్ బృందాలతో పాటు కంట్రోల్ రూమ్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ సెల్, సోషల్ మీడియా సెల్, ఎన్నికల అధికారులు, సిబ్బంది సంపూర్ణ సహకారం అందించారని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విధులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల విజయవంతానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బెస్ట్ స్కూల్ మేనేజ్మెంట్" అవార్డు కైవసం చేసుకున్న సంస్కార్ పాఠశాల



**భైంసా,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్:**

భైంసా పట్టణంలోని సంస్కార్ పాఠశాల"బెస్ట్ మేనేజ్మెంట్" అవార్డును కైవసం చేసుకుంది. విశ్వతేజస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కపిల హోటల్లో నిర్వహించిన వివిధ పాఠశాలల కరాస్పాండెంట్ల సమావేశంలో భైంసా పట్టణానికి చెందిన సంస్కార్ పాఠశాలకు బెస్ట్ స్కూల్ మేనేజ్మెంట్ అవార్డును ప్రకటించారు. ఈ అవార్డును పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పాటిల్ విశ్వతేజ ఫౌండేషన్ వారి సమక్షంలో తీసుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ బెస్ట్ స్కూల్ మేనేజ్మెంట్ అవార్డు తమ పాఠశాలను అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేసే బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ అవార్డుకు కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులకు,పాఠశాల ఉపాధ్యాయులకు ,విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ముధోల్ ఎమ్మెల్యేను కలిసిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు



**ముధోల్ ,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ను సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిర్మల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.రాజేశ్వర్ మాట్లాడుతూ ముధోల్ ఎమ్మెల్యే గారికి అసెంబ్లీలో సిపిఎస్ రద్దు పై చర్చ తీసుకురావాల్సిందిగా కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ మహా పడిపూజకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ముధోల్ ,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ మండల కేంద్రంలో ఈనెల 16వ తేదీన పశుపతినాథ్ ఆలయంలో నిర్వహించే మహా పడిపూజ కార్యక్రమానికి రావలసిందిగా ముధోల్ అయ్యప్ప సేవా సమితి స్వాములు సోమవారం ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కు ఆహ్వానాన్ని అందించారు. అంతేకాకుండా ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మహా పడిపూజ కార్యక్రమానికి వస్తున్నట్లు చెప్పారు.



# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పకడ్బందిగా ఓటరు జాబితా రూపొందించాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**ఆదిలాబాదు బ్యూరో,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పకడ్బందిగా ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సోమవారం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ 2024 కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, చిరునామా, పోలింగ్ కేంద్రాల జి.ఐ.ఎస్. ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. జనవరి 6, 2024న ముసాయదా ఓటరు జాబితా



విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలన్నారు. ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆదేశించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కలెక్టర్ లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఐటిడిఏ పీవో చాహత్ బాజ్ పాయ్, ఆర్డీఓ స్రవంతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్11,సూర్య మేజర్ న్యూస్**

ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్పరెన్సు ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చోటు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బందిగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు.ఓటరు జాబితా సవరణ 2024 కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన






ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, అడ్రస్ ను, పోలింగ్ కేంద్రాల జి.ఐ.ఎస్. ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. జనవరి 6, 2024న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలకపాత్ర పోషిస్తుందని అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్పరెన్సులో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఆదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ భైంసా కోమల్ రెడ్డి, ఖానాపూర్ జీవాకార్, తహశీల్దార్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో మేదా శక్తి పెంపొందించడానికె సైన్స్ ఫెయిర్

**-సైన్స్ అండ్ టెక్నాలజీలో కొత్త కొత్త ఆవిష్కరణలు చేస్తూ భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలి**

**-అర్సివో స్వరూప రాణి**



**బెల్లంపల్లి రూరల్,డిసెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎం ఈ ఓ ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీలో కొత్త కొత్త ఆవిష్కరణలు చేస్తూ భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు.సమాజాన్ని చైతన్యవంతం చేసే ఏకైక సాధనం శాస్త్రీయత అని ఆర్సీఓ కొప్పుల స్వరూప రాణి అన్నారు.సోమవారం బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల,కళాశాల (బాలికలు)లో జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్ - 2023 కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.సైన్స్ అండ్ టెక్నాలజీలో కొత్త కొత్త ఆవిష్కరణలు చేస్తూ భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. ప్రభుత్వం విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా నేడు ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్నాయన్నారు.ప్రస్తుత విద్యా విధానంలో కేవలం పాఠ్యపుస్తకాల్లో చూసి చెప్పడం ద్వారా విద్యార్థులకు ఎక్కువగా గుర్తు పెట్టుకోవడం కష్ట అవుతుంది,సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థుల ఆలోచనలను ఆవిష్కరించడానికి చక్కటి వేదికగా వైజ్ఞానిక ప్రదర్శనలు నిలుస్తాయని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, అధికారులు తీసుకుంటున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.మూడు రోజుల పాటు జరిగే సైన్స్ ఫెయిర్ లో జోనల్ పరిధిలోని 10జిల్లాల నుండి 59 గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని, ప్రతి పాఠశాల నుండి 2 ప్రదర్శనల చొప్పున మొత్తం 180 ప్రదర్శనలు ఉంటాయన్నారు . సైన్స్ ఫెయిర్ లో 92 మంది బాలురు, 140 మంది బాలికలు పాల్గొంటున్నారు. గత ఏడాది ఇక్కడే సైన్స్ ఫెయిర్ కార్యక్రమం విజయవంతంగా చేపట్టడంతో రాష్ట్ర గురుకులాల డైరెక్టర్ నవీన్ నికోలాస్ మళ్ళీ ఇదే పాఠశాలకు ఛాన్స్ ఇచ్చారని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రదర్శనలు చూసి స్పూర్తి పొందాలని కోరారు. మొదటి రోజు ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అతిథులను అక్కట్టుకోగ, విద్యార్థుల పలు సైన్స్ ప్రదర్శనలు అబ్బురపరచాయి. ఈకార్యక్రమంలో ఆర్సీఓ కొప్పుల స్వరూప రాణి, బెల్లంపల్లి ఆర్డిఓ హరికృష్ణ, ఎంఈఓ మహేశ్వర్ రెడ్డి, కేవీకే ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ శివకృష్ణ,వివిధ గురుకులాల ప్రిన్సిపాల్ లు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**అదిలాబాద్ డిసెంబర్ 11 ,సూర్య మేజర్ న్యూస్**

ఎమ్మెల్యేగా గెలపొండిన పాయల్ శంకర్ జైనాథ్ చేరుకొని లక్ష్మీ నారాయణ స్వామి దర్శనం చేసుకున్నారు. సోమవారము ఆలయానికి వచ్చి ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అధికారులు ఎమ్మెల్యే స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు ఎమ్మెల్యే వెంటా బిజెపి నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బిజెపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు నిరాల గ్రామంలో ఫంక్షన్ హల్ లో మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జైనాథ్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.